## టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



4

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
గురువారం 03 అక్టోబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**వనం నాగయ్య, కెరటం న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావులు,శ్రేణులతో కలిసి గాంధీ గారి చిత్రపటానికి మరియు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ... గాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు. అహింసా, శాంతి తన ప్రధాన అస్త్రంగా ఆనాడు ప్రజల్లో చైతన్యం కల్పించి దేశవిదేశాల్లో



## మహాత్ముని జయంతిని వదలని కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు

- రెండు వర్గాలు విడివిడిగా గాంధీ జయంతి కార్యక్రమాలు
- ఆ పార్టీకి మండల అధ్యక్షులు ఎవరో తెలియక తికమక పడుతున్న పార్టీ శ్రేణులు మండల ప్రజలు

5



## నామ ముత్తయ్య, వరమ్మలకు మాజీ ఎంపీ నామ ఘన నివాళులు



4



## సీఎండీ వరుణ్ రెడ్డిని కలిసిన టీజీయూఈఈయూ

3

## ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

3



# ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



(మొదటి పేజీ తరువాయి..)

తన గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు. నేడు రాహుల్ గాంధీ కూడా గాంధీ మార్గంలో ప్రజల మధ్య ఐక్యత శాంతి నెలకల్పాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీ, శాస్త్రి ల స్ఫూర్తి తో ముందుకు పోవాలని సూచించారు. కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా , మహిళా కాంగ్రెస్, సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్ సెల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు రబ్బాని,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, పల్లెబోయిన భారతి చంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఐ ఎన్ టీయూసీ ఉపాధ్యక్షులు ఎండి పాషా , జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర %ాదీజ% సెల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఖైజర్ అబ్బాస్ బేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, మద్దినేని రమేష్ ,బోయిన వేణు, బచ్చలికూర నాగ, జెరిపోతుల అంజనీ కుమార్,నాయకులు గద్దం వెంకటయ్య, నూకారపు వేంకటేశ్వరరావు, సంపటం నరసింహారావు, జహీర్ భాయ్,మందపల్లి నాగమణి,చిత్రవరపు నారాయణమ్మ,గంధం సీతామహాలక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, తోట దమయంతి,మహమూద్, చంద్రిక, జ్యోతి, సుజాత, షేక్ పాషా, రజి,ఐండి నాగేశ్వరరావు, యాసబోయిన శ్రీశైలం, భూక్యా సురేష్ నాయక్, కమతం రామకృష్ణ, కందుల శ్రీనివాస్, అక్కినేని పూర్ణచంద్రరావు, బడేమియా, జాని,కృష్ణయ్య,లాల్ సింగ్, పర్వత శ్రీనివాస్, ముజాహిద్దీన్, బెజ్జం గంగాధర్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వడ్డెబోయినను కలిసిన మార్కెట్ డైరెక్టర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో, కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో, సహచర మిత్రుల ప్రోత్సాహంతో, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమితులైన ఓరుగంటి కిరణ్ 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ గారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోనే నెంబర్ వన్ మార్కెట్ గా ఎదగాలని, మార్కెట్ కు రైతులు తీసుకువచ్చే వ్యవసాయ పంటలను సరైన గిట్టుబాటు ధర ఇప్పించి వారికి ఎలాంటి నష్టం, అసౌకర్యం కలగకుండా కమిటీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు, 25 డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, మైనార్టీ నాయకులు ఖాజా, అనుములు మురళి తదితరులు పాల్గొన్నారు

## టీజీఓ ఆధ్వర్యంలో జాతిపితకు నివాళులు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని టీజీఓ యూనియన్ కార్యాలయంలో (టీజీఓ భవన్) జయంతి వేడుక లను ఏర్పాటుచేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ జిల్లా ట్రెజరర్ శేష ప్రసాద్ వెటర్నరీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమేష్ అదే విధంగా జిల్లా బాధ్యులు డాక్టర్ సంజయ్ పుష్పరాజ్ కృష్ణార్జున్ రావు కనపర్తి వెంకటేశ్వర్లు తమ్మిశెట్టి శ్రీనివాస్ రామకృష్ణ గుమ్మడి మల్లయ్య కొండా వినోద్ బాబు పోలూరి మురళీకృష్ణ ఉపేందర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మహాత్మానికి పూలమాలతోనే ఘన నివాళి అర్పించారు.ం

## క్రాంతి జూనియర్ కళాశాలలో మహాత్మా గాంధీ జయంతి




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత. కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచానికి అహింస సిద్ధాంతాన్ని నేర్పిన మహనీయుడు, గాంధీ అని భారతదేశ స్వాతంత్ర సముపార్జునకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి అని, అందుకే దేశ ప్రజలందరూ జాతిపితగా పిలుచుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా దేశ రెండవ ప్రధాని జై జవాన్ జై కిసాన్ నినాదకర్త లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని వారు చూపిన శాంతియుత మార్గం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత,అధ్యాపకులు వేణు, చైతన్య, నాగలక్ష్మి, స్పందన, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు అన్నారు బుధవారం 40 3 డివిజన్ శాఖ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మోహన్ రావు ఆవిష్కరించారు జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా ఒకటవ శాఖ కార్యదర్శిగా ఆర్ కృష్ణవేణి రెండో శాఖ కార్యదర్శిగా ఎం సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది. స్థానిక యువ నాయకుడు కడియాల నరసింహారావు సిపిఎం పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ ప్రకాష్ సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ మాజీ కౌన్సిలర్ బుర్రి శోభారాణి, నర్రా రమేష్ ముర్రి వెంకటేశ్వర్లు సిహెచ్ వీరభద్రం రెడ్డి ఎస్ కే చెన్న హుస్సేన్ కృష్ణవేణి కనకదుర్గ కడియాల నరసింహారావు మోహన్రావు ఎస్ కే సి పి తదితరులు పాల్గొన్నారు.

## కుతుంబాక కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి అధ్యక్షుడు కుతుంబాక బసవనా రాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం ఖమ్మం కార్పొరేషన్, మమత రోడ్ లో కుతుంబాక శ్రీరామ్ నివాసంలో బసవనారాయణ కుటుంబ సభ్యులను ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శించారు. బసవనారాయణ పెద్ద కుమారుడు శ్రీనివాస్, చిన్న కుమారుడు డాక్టర్ శ్రీరామ్‌లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుతుంబాక బసవనారాయణతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. నామ వెంట బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, ప్రసాద్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి




**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుక టి ఎన్ జి ఓస్ యూనియన్ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి దూతగా పేరుగాంచిన గాంధీ భారతీయుడు కావడం మనకు గర్వకారణమన్నారు. అయన చూపిన మార్గాన్ని అనుసరించినప్పుడే అయన ఆశయాలు నెరవేర్చిన వరమవుతామని పెర్కొన్నారు. అయన స్ఫూర్తితోనే తెలంగాణా ఉద్యమం నడిచిందని తద్వారా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఇదే మహాత్ముడు చూపిన మార్గానని పేర్కొన్నారు. యూనియన్ ఆడహాక్ కమిటీ సభ్యులు జడ్ ఎస్ జయపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆడహాక్ కమిటీ కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టి ఎన్ జి ఓస్ మాజీ జిల్లా అధ్యక్షులు పొట్టపెంజర రామయ్య, డి ఆర్ డి ఓ అదనపు ప్రాజెక్టు అధికారి ఎం డి నూరిద్దీన్, కమిటీ సభ్యులు కొమరగిరి దుర్గాప్రసాద్, శ్రీధర్ సింగ్, నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొప్పుల దిలీప్, తాళ్లూరి శ్రీకాంత్, పూసపాటి శ్రీనివాస్, మెట్టు వీరన్న, రుక్మారావు, అన్వేష్, ఎస్ కె సలాం, తన్నీరు ప్రవీణ్, ఈ రవిచంద్ర, సగ్గుర్తి ప్రకాశరావు, డి ఆర్ డి ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణరావు, సుధాకర్, కాంతారావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆర్ ఎస్ రేవతి, డి పి ఎం వి పద్మావతి, ఏ పి ఎం లు ఎం రామారావు, ఎం శ్రీనివాసరావు, పి హరినారాయణ, బి నాగపుల్లారావు,, శ్యాంకుమార్ ముఖీద్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎండీ వరుణ్ రెడ్డిని కలిసిన టీజీయూఈఈయూ



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై సీఎండీ వరుణ్ రెడ్డి ని ఎన్పీడీసీఎల్ కార్యదర్శి ఎం. ప్రసాద్ ఆధ్వర్యంలో టీజీయూఈఈయూ కలిసి వినతిపత్రం అందజేసినారు. ముఖ్యం గా బదిలీ లు మూడు సంవత్సరములకు, ఉద్యోగులలో40 శాతం మాత్రమే బదిలీ చేయాలని,మ్యూచువల్ రిక్వెస్టు ఉండాలని కోరడం జరిగినది. ఈమధ్యప్రమోషన్ పొందిన ఎఎల్ఎంలకు సొంత ప్రాంతాలకు బదిలీ చేయాలని, డివిజన్లు, జిల్లాల బదిలీలు చేయాలని మరికొన్ని కార్మిక ,ఉద్యోగ సమస్యలపై సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన సిఐటియు ఎన్పీడీసీఎల్ నాయకత్వం. ప్రొటెక్షన్ అర్హత ఉన్న వారందరికీ ప్రొటెక్షన్ లెటర్లు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలవాల స్వామి పాల్గొని ప్రసంగించినారు. కంపెనీ అధ్యక్షులు జి. ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ గారు ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ని జిల్లాల కమిటీలు త్వరలో ఏర్పాటు చేయాలని ,మెంబర్షిప్ పూర్తిచేయాలని,కార్మిక సమస్యలైన ఆర్టిజన్ ల జేఏసీ కమిటీలు ఏర్పాటు చేయాలని పిసు రేట్ కార్మికులైన మీటర్ రీడర్లు ,బిల్ కలెక్టర్లు, స్టోర్ సమస్యల పట్ల స్పందించి ,సాధించే వరకు అండగా నిలవాలని , అనుమాన్లు కార్మికుల, ఆర్టిజన్ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సహకారం అందించాలని ,రాబోయే కాలంలో ఈ సమస్యల పై మరింతగా, పోరాడాలని సాధించేవరకు నిలబడాలని కార్మికులను ఐక్యం చేయాలని, యూనియన్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబి సభ్యులు సధాకర్, వెంకటేశ్వరరావు, సిఐటియు ఆనంద్, కంపెనీ స్థాయి జిల్లాల, అధ్యక్షులు, కార్యదర్శులు, ఆర్టిజన్ అనుమాన్లు ,నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రు. 3 లక్షల పరిహారం అందించాలి




**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్:** ఈ నెల ఆగస్టు 31 వ తారీఖున వచ్చిన వరదలకు ముంపునకు గురైన కుటుంబాలకు నష్టపరిహారం 3 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ మరియు శాఖ కార్యదర్శులు సమావేశం స్థానిక గుమస్తాల సంఘ భవనాలు షేక్ హిమామ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల ఆగస్టు 31న మరియు సెప్టెంబర్ ఒకటో తారీఖున ఖమ్మం మందేరు వరద మనకు ఖమ్మం త్రీ టౌన్ లో మున్నేరు ప్రక్కన ఉన్నటువంటి ఇండ్లు మొత్తం కూడా ఇండ్లలోకి నీరు చేరి చాలా ఆస్తి నష్టం జరిగింది బియ్యం వాషింగ్ మిషన్లు ఫ్రిజాలు టీవీలు బట్టలు ఇంకా ఇంటికి సంబంధించిన దస్తావేజులు మరియు పిల్లల పుస్తకాలు సర్టిఫికెట్లు అన్నీ కూడా వరదలో కొట్టుకొని పోయి చాలా నష్టానికి గురైనారు ప్రభుత్వం ఇచ్చినటువంటి కేవలం 16500 రూపాయలు వాళ్ళ ఇల్లు శుభ్రం చేసుకోవడానికి కూడా సరిపోవడం లేదన్నారు.

# నామ ముత్తయ్య, వరమ్మలకు మాజీ ఎంపీ నామ ఘన నివాళులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తల్లితండ్రులు స్వర్గీయ నామ ముత్తయ్య, వరలక్ష్మి లకు బుధవారం నాడు నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళ్లు అర్పించారు నామ వరమ్మ నాల్గవ వర్ధంతి తో పాటుగా నేడు మహాలయ పక్ష అమావాస్య సందర్భంగా వారి పితృదేవతలను గుర్తుచేసుకుంటూ ఖమ్మం లోని వారి నివాసం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వారి సోదరులు నామ రామారావు, నామ శీతయ్య, నామ కృష్ణయ్య లతో కలిసి ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం లో నామ ముత్తయ్య, వరమ్మల స్మృతి వనం లో వారి విగ్రహాలకు నివాళ్లు అర్పించి అక్కడే కుటుంబ సభ్యులతో కలిసి కొద్దిసేపు గడిపారు తమ మాతృమూర్తి అమ్మ పరమపదించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా, అమ్మ ప్రేమ, వారికి చేసిన మార్గనిర్దేశం ఎప్పటికీ వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

**అమ్మే తన తొలి గురువు:**

నామ తన అమ్మే తొలి గురువన్నారు, అమ్మ దగ్గర నుంచే అందర్నీ ఆదరించడం, సమాజ సేవ చేయడం నేర్చుకున్నాను అన్నారు. చిన్నతనంలోనే వ్యవసాయ పనులకు వెళ్లడం ద్వారా రైతుకూలీల కష్టనష్టాలు తెలుసుకోవటంతో పాటు, చిన్నప్పటి నుండి అమ్మ పడ్డ ఇబ్బందులు చూశాను అన్నారు. నలుగురు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు ఉన్న పెద్ద కుటుంబాన్ని సాకడానికి అమ్మ అనేక పాట్లు పడ్డారని, ఆమె పడిన కష్టం వృధాగా పోలేదని బిడ్డలందరూ ఉన్నతంగా, ఉత్తమంగా ఎదిగామని చెప్పారు. తనకు అమ్మ అంటే



ఎంతో ప్రేమని, అప్పట్లో ఏ ముఖ్యమైన పని మొదలు పెట్టినా.. అమ్మ కాళ్ళకు నమస్కరించిన తర్వాతనే ప్రారంభిస్తానని, ఎంత బిజీగా ఉన్నా.. అమ్మతో మాట్లాడిన తర్వాతనే తాను తన చేసుకునేవాడినని పేర్కొన్నారు.

**అమ్మ కష్టం వృధాగా పోలేదు, అమ్మ ఇచ్చిన రెండు రూపాయలతో...**

“గేదెల జీతగాడు లేదని, 8వ తరగతి తర్వాత నాన్న నన్ను చదువుమాన్పించి గేదెల వెంట పంపించారని, అప్పుడు తన తోటి వారు బడికి వెళుతుంటే.. బాగా చదువుకోవాలనే సంకల్పంతో అప్పుడు అమ్మ దగ్గర రెండు రూపాయలు తీసుకొని పాల్వంచలో వారి మామయ్య ఇంటికి వెళ్లి, ఆయన తోడ్పాటుతోనే ఇంటర్‌వరకు చదివారు. ఆ తర్వాత కేటీపీఎస్‌లో మూడున్నర కూలీగా ప్రస్థానం ప్రారంభించి, నేడు ఈ స్థాయికి చేరుకున్నాను. చిన్నతనంలో తన పైన ఎప్పుడైనా నాన్న ముత్తయ్య కోప్పడితే, వెంటనే అమ్మ కలుగజేసుకొని నచ్చజెప్పేదన్నారు. ఇప్పటి వరకూ నామ జీవితంలో అణువణువూ అమ్మ ఉన్నారని, నాన్న 1995లో మరణించిన తర్వాత.. 1996లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్టు ప్రారంభించి, అమ్మే అన్నీ తానే నడిపించి ఎందర్నో ఆదుకున్నారు అని ఈ సందర్భంగా తెలిపారు.

**సమాజ సేవలో తల్లి గొప్ప కృషి**

సమాజ సేవతో ఎందరికో జన్మనివ్వని అమ్మగా మారింది. ఆపద లో వున్నవారికి నేనున్నాంటూ అండగా నిలిచింది. తన పిల్లలు అభివృద్ధిలోకి రావాలని ఏ తల్లి అయినా కోరుకుంటుంది. కానీ.. వరలక్ష్మమ్మ మాత్రం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ తన బిడ్డలుగానే భావించి, సహాయ, సహకారాలు అందించడం ద్వారా వారి అభివృద్ధికి బాటలు వేసింది. వరలక్ష్మమ్మ నాడు తన భర్తతో పాటు రైతుగా అనేక కష్టాలు పడింది, ఆ కష్టాలను గుర్తు ఉంచుకొని, తరువాత పేద రైతుల కోసం బావులు తవ్వించడం, బోరు మోటార్లు పంపిణీ చేసి వారి కన్నీళ్లు తుడిచింది. ఎందరో పేద పిల్లలకు రూ. కోట్లు ఖర్చు చేసి విద్యా దానం చేసింది. సామాజిక సేవలో ఆమె కృషి అనిర్వచనీయం, 25 సంవత్సరాలుగా నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్షలాది మందికి ఆపన్నహస్తం అందించింది. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎందరికో జీవనోపాధిని అందించారు. వందలాది గ్రామాల్లో బోర్ల ఏర్పాటు, వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా, రైతులకు పొలాల్లో బోర్లు, పొలాలకు వెళ్లటానికి డొంక, నూతన రహదారులు ఏర్పాటు, వరద, అగ్ని ప్రమాద బాధితులకు సహాయం, మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, విద్యార్థులకు సహాయం, వికలాంగులకు సైకిళ్లు, ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ, కరోనా సమయం లో చేసిన సేవ కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాలు ద్వారా నామ ట్రస్ట్ పేరు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ :**తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని కొండాపూర్ లోని వారి నివాసం లో పురుషోత్తమ్ రెడ్డి చిత్ర పటం వద్ద ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. మంత్రిని పరామర్శించిన వారిలో కార్తిక్ చిదంబరం, సురేష్ షట్కర్, శ్రావణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళలపై దాడులు అరికట్టాలి

**బండి పద్మ, ఐద్వా జిల్లా అధ్యక్షులు**




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఐద్వా అఖిల భారత మహిళా ప్రజాతంత్ర సంఘం మధిర మండల పట్టణ మహాసభ స్థానిక బోడెపుడే భవన్ నందు సాగి వెంకట రామ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు బండి పద్మ మాట్లాడుతూ దేశంలో నిత్యం మహిళలపై హింస జరుగుతుందని దానిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు మహిళలకు పని ప్రదేశంలో కుటుంబంలో బహిరంగ ప్రదేశాలలో వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి పనిలోనూ మహిళలు ఉన్నప్పటికీ మహిళా శ్రమ పట్ల వివక్ష చూపించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ జిల్లా నాయకులు పయ్యావుల ప్రభావతి కొల్లేటి అరుణ గౌరరాజు ధనలక్ష్మి తేజావత్ వజ్రమ్మ మరియు ఇతర నాయకులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# అహింసా వాది అందరి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ

**సూరం శెట్టి కిషోర్**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** గాంధీ జయంతి సందర్భంగా మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పేరు చెబితే చాలు గుర్తొచ్చేది మహాత్మా గాంధీనే,తన ప్రాణాన్ని సైతం స్వాతంత్రం కోసమే అర్పించారని. అందుకే గాంధీ జయంతిని స్ఫూర్తివంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి





భారత జాతికి స్వేచ్ఛా,స్వాతంత్ర్యం అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్రోద్యమంలో అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటీష్ పాలకులన పారద్రోలిన గొప్ప అహింసా వాది మహాత్ముడని,ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడేందుకు యువత కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత, మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోన ధని కుమార్, ఎర్రగుంట లక్ష్మి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, తన్నీరు రామకృష్ణ, రంగా శ్రీనివాసరావు, పారు పల్లి విజయ్, కోట డేవిడ్, షేక్ జహంగీర్, సిద్ధంశెట్టి సందీప్, కోన నరసింహారావు, పతేపరపు సంగయ్య, మైలవరపు చక్రి, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్ వివిధ హోదాలలోని మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహాత్ముని జయంతిని వదలని కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు

- **రెండు వర్గాలు విడివిడిగా గాంధీ జయంతి కార్యక్రమాలు**
- **ఆ పార్టీకి మండల అధ్యక్షులు ఎవరో తెలియక తికమక పడుతున్న పార్టీ శ్రేణులు మండల ప్రజలు**

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 2 దుమ్ముగూడెం** : దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు పిచ్చి పీక్స్ కు వెళ్లిందనే ఇప్పుడు ట్రెండింగ్ లో ఉన్న పదానికి సరిగ్గా సరిపోతుంది. ఆ పార్టీ వరకు ఎలా ఉన్నా కనీసం ఆ మహాత్ముని జయంతిని కార్యక్రమాన్ని అయినా పార్టీ ఆధ్వర్యంలో ఒకటిగా నిర్వహించి తమ హుందాతనాన్ని కాపాడవలసిన నాయకులు గాంధీ జయంతిని కూడా వదలలేదు మండల కేంద్రం లక్ష్మీనగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేనే దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని అని చెప్పుకుంటున్న వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొందే%శీ% వీరయ్య వర్గానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ఈ గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ వర్గానికి దీటుగా మండల కేంద్రము లక్ష్మీనగరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అసలైన అధ్యక్షుడు నేనే గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నేనే కొనసాగుతూ వస్తున్నాను ప్రస్తుతం కొనసాగుతున్నాను అని చెప్పుకుంటున్న లంకా శ్రీనివాసరావు ( అబ్బులు) ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన డాక్టర్ తెల్లం వెంకట్రావు వర్గంగా చెప్పుకునే నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన పార్టీ సుదీర్ఘకాలం భారతదేశాన్ని పాలించిన పార్టీ. కథ అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాది గాంధీ సిద్ధాంతం మాదంతా



గాంధీయవాదం మహాత్ముని అడుగుజాడల్లోనే మేమంతా నడుస్తాం అని పదేపదే పార్టీ వేదికల మీద బహిరంగ సభలలో చెప్పుకునే ఆ పార్టీలో ఇలా చిల్లరగా అది కూడా ఓ మహాత్ముని జయంతి వేడుకలను చేయడం ఏంటని పలువురు రాజకీయ విశ్లేషకులు మండల ప్రజలు ప్రతిపక్ష పార్టీలు పెదవి విరుస్తున్నారు. ఈ పార్టీ ఆ మహాత్ముడికి ఇచ్చే విలువ ఇదేనా అని కొందరు అంటుండగా గాంధీ సిద్ధాంతంలో ఇలా గ్రూపులు గా ఏర్పడి ఎవరికి వారే




యమునా తీరే అన్నట్లుగా ఉండమని ఎక్కడా చెప్పలేదే అని మరికొందరు అంటున్నారు. అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలలో పార్టీ కార్యక్రమాలలో ప్రైవేటు కార్యక్రమాలలో స్వాగతాలు పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో మాత్రం అటు మాజీ శాసనసభ్యులు పోదే%శీ% వీరయ్య ఫోటో ఇటు ప్రస్తుత భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఫోటో మధ్యలో కార్యకర్తలు నాయకుల ఫోటోలు. ఈ ఫ్లెక్సీలలో మాత్రం అంతా ఒక చోటనే ఉన్నట్లు కనిపిస్తున్న ఆచరణలో మాత్రం మా రూటే సపరేటు అంటూ ఎవరికి వారె కార్యక్రమాలు నిర్వహిస్తూ పోటీ పత్రికా ప్రకటనలు చేస్తూ వీళ్ళ గ్రూపులు కూడా ఏంటి రా బాబు అనేలా వ్యవహరిస్తున్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ అంటేనే అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ ఏ వర్గ నాయకుడిని ఏమంటే ఏమొస్తుందో మనకెందుకు వచ్చిన గొడవ మండలంలో జరిగే కార్యక్రమానికి వచ్చామా వెళ్లేమా అంతే ఈ గ్రూపులను సమన్వయం చేసి కలపవలసిన పై స్థాయి నాయకులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారు.

**అసలు దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎవరు**

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీకి అసలైన అధ్యక్షుడు ఎవరు? గత కొన్ని నెలలుగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నాయకులలో మండల ప్రజలలో పత్రికా విలేకరులలో చక్కర్లు కొడుతున్న ఓ పెద్ద ప్రశ్నగా మిగిలింది. కాంగ్రెస్ పార్టీకి గతంలోలంక శ్రీనివాసరావు( అబ్బులు) మండల అధ్యక్షులుగా పనిచేశారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే పోదె%శీ% వీరయ్య అప్పటి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పోటీ చేయగా వాటిని పాలయ్యాడు ఓటమికి అనేక సమీక్షలు నిర్వహించిన అనంతరం దుమ్ము గూడెం మండలంలో పార్టీకి పడవలసిన ఓట్లు పడకపోవడానికి అప్పటి అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు అబ్బులు మరికొందరు నాయకులు కారణం అని భావించి కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వాదాల ఉన్న పొదె%శీ% వీరయ్య ఆయనను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తూ కాంగ్రెస్ పార్టీ వర్గాలకు కానీ మండల ప్రజలకు కానీ పెద్దగా సుపరిచితుడు కానీ వీరమాచినేని వినిల్ అనే వ్యక్తిని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రం జారీ చేశారు. అప్పటినుండి వీరమాచినేని వినీల్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలోకి వెళ్లే ప్రయత్నం చేస్తుండగా ఈ క్రమంలో డాక్టర్ తెల్లం



వెంకట్రావు భద్రాచలం ఎమ్మెల్యే పదవితో సహా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో లంక శ్రీనివాసరావు అతని అనుచర గణం నాయకులు కార్యకర్తలు వెంకట్రావు గ్రూపుగా చలామణిలోకి వచ్చారు ఈ గ్రూపు కూడా ఎమ్మెల్యే పర్యటలో పాల్గొనడం అధికారిక కార్యక్రమాలలో పాల్గొనడం పార్టీ కార్యక్రమాల తో గ్రామాలలో ప్రజల వద్దకు వెళ్లే ప్రయత్నం చేస్తుండడంతో వరకు పోరు ముదిరి పాకాన పడింది. ఇది అంతటితో ఆగలేదు ఈ రెండు వర్గాలు పార్టీ కార్యక్రమాలు గాని అధికారిక కార్యక్రమాలు గాని నిర్వహించినప్పుడు పత్రికా ప్రకటనలు విడుదల చేస్తూ ఇరువురు వేరువేరు ప్రకటనలలో తామే దుముడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అని కోరుకుంటూ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నారు. ఒక పార్టీకి మండలానికి ఒకరే అధ్యక్షులు ఉంటారు కానీ దుమ్ముగూడెం మండలంలో ఒక పార్టీలోనే ఇద్దరు వ్యక్తులు తామే మండల అధ్యక్షులు మంటే తామే మండల అధ్యక్షులు అని చెప్పుకుంటున్నడంతో ఎవరు అసలైన మండల అధ్యక్షులు రా బాబు అంటూ మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేణులు చర్చించుకుంటున్నారు. ఎవరు అసలైన అధ్యక్షుడు అనే విషయంలో ఆ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కాదు పత్రికా విలేకరులకు ఈ తలనొప్పి తప్పడం లేదు ఇద్దరూ వేరువేరుగా విడుదల చేసే పత్రిక ప్రకటనలలో తామే అధ్యక్షులము అని రాస్తున్నారు ఇప్పుడు ఎవరు అసలైన అధ్యక్షుడు అని పత్రికా ప్రకటనలో రాయాలి అన్న విషయంలో పత్రికా విలేకరులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆ పార్టీ అధిష్టానం ఈ గ్రూపుల గోల ఇద్దరూ అధ్యక్షుల ప్రకటనల గోలని పరిష్కరిస్తారో లేదో చూడాలి.

## గార్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు మాచర్ల సుందర్ కుమార్ హెచ్.యంగా బాధ్యతలు స్వీకరణ..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల పూర్తి అదనపు హెచ్,ఎం గా మాచర్ల సుందర్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. పూర్వం అదే ప్రభుత్వ పాఠశాలలో మాచర్ల సుందర్ కుమార్ విద్యను అభ్యసించి, అదే బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్తి అదనపు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకోవడం విద్యాభిమానంలో సర్వత్ర అభినందనీయం. గతంలో పట్టణ కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ అసిస్టెంట్ గా 8



సంవత్సరాలు పనిచేశారు. తదుపరి బదిలీల్లో భాగంగా మండల పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలపురానికి బదిలీ పై అక్కడ విద్యార్థులకు 8 సంవత్సరాలు విద్యార్థులకు విద్యాపరమైన సేవలు అందించారు. పిదప మండల పరిధి పెద్ద కిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 సంవత్సరాలు పాటు అనుభవంతో కూడిన విజ్ఞాన ప్రక్రియలను చేపట్టారు. ఇన్స్పైర్ లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్లో తన గైడ్ లైన్స్ తో విద్యకు సంబంధించిన ప్రాజెక్టులను, పలు నమూనాలను, విద్యార్థుల చేత తయారు చేయించి జిల్లాలో ప్రదర్శన గావించారు. స్థానిక పట్టణ కేంద్రంలో నివాసం ఉంటూ, సమయపాలన పాటిస్తూ సెలవు రోజుల్లో సైతం పాఠశాల విద్యార్థులకు అందుబాటులో కొనసాగటం మాచర్ల సుందర్ కుమార్ ప్రత్యేకత. ఏ పాఠశాలలో పనిచేస్తే ఆ పాఠశాల పరిధి ఆవాస నివాస ప్రాంతాలలో బడి ఈడులను గుర్తించి, మధ్యలో మానివేసిన పిల్లలను గమనించి తల్లిదండ్రులతో చర్చించి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించేవారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడుగా, ప్రవృత్తి రీత్యా జన విజ్ఞాన వేదిక బాధ్యులుగా కార్యక్రమాలను మూడు దశాబ్ద కాలాల్లో చురుకుగా పని చేస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు మూఢనమ్మకాలు పారదోలేందుకు అవగాహన కల్పించారు.